




# కరపత్రం


SINCE 2014

గురువారం డిసెంబర్ 12 2024 | సంపుటి :0 | సంచిక : 64 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4


## భారాస తలచుకుంటే రాజీవ్, ఇందిర విగ్రహాలుండేవా?: రాహుల్‌కు కేటీఆర్ లేఖ



హైదరాబాద్: భారాస తలచుకుంటే రాజీవ్‌గాంధీ పేర్లు, ఇందిరాగాంధీ విగ్రహాలు ఉండేవా?అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి లేఖ రాశారు.

"తెలంగాణ బతుకు ఛిద్రం అవుతుంటే ప్రేక్షక పాత్ర వహిస్తారా? నమ్మి అధికారమిస్తే తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీస్తారా? గ్యారంటీలకు దిక్కులేదు.. హామీలకు పత్తాలేదు, డిక్లరేషన్‌కు అడ్రస్ లేదు. కాంగ్రెస్ పాలనలో అన్నదాతల నుంచి ఆడబిడ్డల వరకు అందరూ బాధితులే. వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామికవర్గం వరకు అందరూ వంచితులే. ఇందిరమ్మ రాజ్యమంటే ఇంటింటా నిర్బంధం.. సకల రంగాల్లో సంక్షోభం. పదేళ్లలో పేదల బతుకులు మార్చాం తప్ప.. పేర్లు మార్చలేదు. భారాస తలచుకుంటే రాజీవ్ పేర్లు, ఇందిరా విగ్రహాలు ఉండేవా? నీచ సంస్కృతికి సీఎం ఫుల్‌స్టాప్ పెట్టకపోతే జరగబోయేది అదే" అని కేటీఆర్ లేఖలో పేర్కొన్నారు.

# కేటీఆర్ వ్యాఖ్యలను పట్టించుకోవాల్సిన అవసరం లేదు: ఉత్తమ్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలను అంతగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు శిక్షణ తరగతులను బీఆర్ఎస్ బాయ్ కాట్ చేయడం సరికాదన్నారు. అన్నింటికి రాజకీయ రంగు పులమడం మంచిది కాదని దుయ్యబట్టారు. ఇవాళ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు శిక్షణ తరగతుల సందర్భంగా ఓ మీడియా చానల్ తో మాట్లాడిన ఉత్తమ్.. రాజీవ్ గాంధీ, తెలంగాణ తల్లి విగ్రహం తొలిగించే అవకాశం బీఆర్ఎస్ కు రాదన్నారు. ఈ రాష్ట్రంలో మరో పదేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉండబోతున్నదని ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్, అసెంబ్లీ, కౌన్సిల్ ప్రజాస్వామ్యానికి దేవాలయాల వంటివని నీటిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.



# భోగాపురం విమానాశ్రయం 2026 జూన్ కల్లా సిద్ధం

- శంషాబాద్ ఎయిర్‌పోర్టు వెనుక ఏపీ సీఎం చంద్రబాబు కృషి ఉందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు.
- అప్పట్లో 5 వేల ఎకరాల భూసేకరణ అంటే సామాన్యమైన విషయం కాదని చెప్పారు.

2లో



## వరంగల్ నగరాభివృద్ధి పనులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయండి: మంత్రి పొంగులేటి

హైదరాబాద్: వరంగల్ నగరాభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సచివాలయంలో మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో మంత్రి కొండా సురేఖ , సీఎం ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇటీవల వరంగల్ పర్యటనకు వచ్చినప్పుడు సీఎం రేవంత్ రెడ్డి స్థానిక ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పలు హామీలు ఇచ్చారని తెలిపారు. నగరంలో అభివృద్ధి పనులను ప్రాధాన్యతా క్రమంలో చేపట్టాలని,

2లో



# చిదంబరం తెలంగాణ ప్రకటనకు కేసీఆరే కారణం : హరీశ్‌రావు



- నాటి కేంద్ర మంత్రి చిదంబరం నుంచి తెలంగాణ ప్రకటన వచ్చిందంటే దానికి కారణం కేసీఆర్ అని మాజీ మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు.
- ఈ సత్యాన్ని ఏమార్చాలని కాంగ్రెస్ చూస్తోంది అని సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ధ్వజమెత్తారు.
- సంగారెడ్డిలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.

2లో

## రేవంత్ రెడ్డి ఏ రోజు 'జై తెలంగాణ' అనలేదు.. ఉద్యమంలో పాల్గొనలేదు : హరీశ్‌రావు

సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంది అని మాజీ మంత్రి హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డి చరిత్రలో ఏ రోజు జై తెలంగాణ అనలేదు ఉద్యమంలో పాల్గొనలేదు అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. సంగారెడ్డిలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.

2లో

## నందిని సిధారెడ్డి ఉదాత్త నిర్ణయం ప్రతి తెలంగాణ వాసికి గర్వకారణం : కేటీఆర్



హైదరాబాద్ : 'కోటి రూపాయలు ముఖ్యం కాదు. కోట్లాది ప్రజల గుండెల తల్లి ముఖ్యం. అందుకే ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరించిన' అని ప్రముఖకవి, రచయిత నందిని సిధారెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో నందిని సిధారెడ్డి ప్రకటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు.

తెలంగాణ తల్లి రూపం మార్చి బతుకమ్మను తొలగించడం మన రాష్ట్ర చరిత్ర, సంస్కృతి, ఆత్మగౌరవానికి చెరగని మచ్చ. సంస్కృతిని హననం చేసే ప్రభుత్వం చేత సన్మానం చేయించుకోలేనని ప్రకటించి రేవంత్ ప్రభుత్వ చర్యను నిరసిస్తూ ప్రముఖ కవి నందిని సిధారెడ్డి తీసుకున్న సాహసోపేతమైన ఉదాత్త నిర్ణయం ప్రతి తెలంగాణ వాసికి గర్వకారణం. తెలంగాణ ఆత్మగౌరవం, సంస్కృతి పరిరక్షణకు మీరు చూపిన నిబద్ధతకు నా హృదయపూర్వక అభినందనలు. ఆత్మగౌరవ పరిరక్షణ ఉద్యమంలో మీ మార్గదర్శకత్వానికి శిరస్సు వంచి నమస్కారాలు అని కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

## మోహన్‌బాబు, విష్ణుకు హైకోర్టులో ఊరట

సినీనటుడు మోహన్‌బాబు, విష్ణుకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది.



2లో

## మీకు చేతకాక పోతే గద్దె దిగండి కానీ.. పేద పిల్లలను విషాహారంతో చంపకండి : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



2లో

## మీడియా ప్రతినిధులు మోహన్ బాబు దానిని ఖండిస్తూ ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేత.

మీద నరసాపూర్.



మెదక్ జిల్లా నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయం ముందు మీడియా ప్రతినిధి పై మోహన్ బాబు దాడిని ఖండిస్తూ నిరసన .మోహన్ బాబును అరెస్టు చేయాలంటూ డిమాండ్, ఆర్డీవో కు వినతి పత్రం అందజేత ఈ కార్యక్రమంలో పాత్రికేయ మరియు ప్రింట్ మీడియా. పాల్గొనడం జరిగింది.

# చిదంబరం తెలంగాణ

## ప్రకటనకు కేసీఆరే కారణం : హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

ఆనాడు రేవంత్ రెడ్డిని తెలంగాణ కోసం రాజీనామా చేయమంటే రాజీనామా చేయలేదు.. చంద్రబాబుని రాజీనామా చేయమంటే తుపాకీ పట్టుకుని వచ్చాడు రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు గుర్తు చేశారు. జవహర్ లాల్ నెహ్రూ, మహాత్మా గాంధీ పోరాటం వల్ల కాదు బ్రిటీష్ వాళ్లే దయతలిచి స్వాతంత్ర్యం ఇచ్చారు అన్నట్టు రేవంత్ రెడ్డి మాటలు ఉన్నాయని విమర్శించారు. తెలంగాణ గురించి సీఎం రేవంత్ ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. లేకుంటే నీ రెండు కళ్ళ సిద్ధాంతం గుర్తుకు వస్తుందని హరీశ్‌రావు తెలిపారు.

సోనియా గాంధీని బలి దేవత అన్న రేవంత్ రెడ్డినే ఇప్పుడు అదే నోటితో దేవత అంటున్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి మేమే తెలంగాణ తెచ్చామని చెబితే అయిపోతోందా. ఎక్కడ అధికారికంగా తెలంగాణ తల్లి విగ్రహం పెట్టలేదు అని సీఎం రేవంత్ చెప్పారు. సంగారెడ్డి కలెక్టరేట్‌లో జూన్ 2, 2015లో అధికారికంగా తెలంగాణ తల్లి విగ్రహం ప్రతిష్ఠించాం. గ్రామాల్లో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాలను రేవంత్ రెడ్డి ఇప్పుడు తొలగిస్తారా..? జూన్ 22, 2023 నాడు సెక్రటేరియట్ వద్ద కేసీఆర్ తెలంగాణ తల్లి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. తెలంగాణలో ఉన్న తెలుగుతల్లి విగ్రహాన్ని ఎవరైనా మార్చారా..? నువ్ మార్చాల్సింది ప్రజల బతుకు.. విగ్రహాల మార్పు కాదు. తెలంగాణ ఉద్యమం చరిత్ర రాస్తే రేవంత్ రెడ్డిది అందులో ద్రోహ చరిత్రే ఉంటుంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## రేవంత్ రెడ్డి ఏ రోజు 'జై తెలంగాణ' అనలేదు.. ఉద్యమంలో పాల్గొనలేదు : హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

డిసెంబర్ 9న తెలంగాణ ఏర్పాటు ప్రకటన వచ్చిందంటే కారణం కేసీఆర్ అని హరీశ్‌రావు తెలిపారు. కానీ ఎవరో దయతో వచ్చిందని సీఎం చెబుతుంటే ఇది తెలంగాణ ఉద్యమం, అమరులను అవమాన పరచడమే అని మండిపడ్డారు. తెలంగాణకి నంబర్ వన్ విలనే కాంగ్రెస్ పార్టీ. 2001లో కేసీఆర్ పార్టీ పెట్టకపోతే తెలంగాణ అనే మాటే లేదు కదా. తెలంగాణ అనే పదం అసెంబ్లీలో ఆనాడు నిషేధించారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలన, 16 ఏళ్ల టీడీపీ పాలనలో తెలంగాణ అనే పదం లేకుండా చేశారని హరీశ్‌రావు గుర్తు చేశారు. కేసీఆర్ కేంద్ర మంత్రిగా ఉండి ఢిల్లీలో 32 రాజకీయ పార్టీలను ఒప్పించి తెలంగాణకు అనుకూలంగా లేఖలు తెప్పించారు. 2004 నుంచి 2009 వరకు మాతో పొత్తు పెట్టుకుని తెలంగాణ ఇవ్వకుండా మోసం చేసిన పార్టీ కాంగ్రెస్. నవంబర్ 29 లేకపోతే డిసెంబర్ 9 ప్రకటన లేదు. డిసెంబర్ 9న తెలంగాణ ప్రకటన లేకపోతే జూన్ 2 లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## మరో మార్గం లేకనే రాజ్యసభ ఛైర్మన్‌పై అవిశ్వాసం- ఖర్గే



దిల్లీ: భారత ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మరోసారి ఆరోపించారు. ఛైర్మన్ ప్రవర్తన.. ఆ పదవి గౌరవానికి విరుద్ధంగా ఉందన్నారు. ప్రతిపక్ష నేతలను ఆయన లక్ష్యంగా చేసుకుంటున్నారని, తరచూ ప్రభుత్వాన్ని ప్రశంసిస్తున్నారని ఆరోపించారు. ఇండియా కూటమి నేతలతో కలిసి మీడియాతో మాట్లాడిన ఖర్గే.. రాజ్యసభ ఛైర్మన్ ఓ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిలా వ్యవహరిస్తున్నారని అన్నారు.

అనుభవజ్ఞులైన ప్రతిపక్ష నేతలకు ఛైర్మన్ ఉపన్యాసాలు ఇస్తున్నారని, వారిని మాట్లాడనీయకుండా నిలువరిస్తున్నారని కాంగ్రెస్ అధినేత పేర్కొన్నారు. రాజ్యసభలో అంతరాయాలకు ప్రధాన కారణం ఛైర్మనేనని, ఆయన ప్రభుత్వ అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఛైర్మన్‌పై ఎలాంటి వ్యతిరేకత లేనప్పటికీ ఆయన తీరుతో విసిగిపోయామని అన్నారు. అందుకే ఆయన్ను తొలగించేందుకు నోటీసులతో ముందుకెళ్లడం మినహా వేరే మార్గం లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు పేర్కొన్నారు.

**చరిత్రలో తొలిసారి..**

1952 నుంచి ఇప్పటివరకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 67 కింద ఉపరాష్ట్రపతికి వ్యతిరేకంగా ఒక్కసారి కూడా తీర్మానం తీసుకురాలేదని ఖర్గే పేర్కొన్నారు. ఎందుకంటే.. ఆ పదవిలో కొనసాగిన వారు ఎన్నడూ రాజకీయాలు చేయలేదని, నిష్పక్షపాతంగా వ్యవహరించారని అన్నారు. అధికారంలో ఉన్న భాజపా.. ప్రజాస్వామ్యంపై తీవ్ర స్థాయిలో దాడి చేస్తోందని డీఎంకే నేత తిరుచ్చి శివ ఆరోపించారు. విపక్ష నేతల వ్యాఖ్యలను సమర్థించిన తృణమూల్ కాంగ్రెస్ నేత నదీముల్ హక్.. సభలో తాము మాట్లాడేందుకు అనుమతించడం లేదన్నారు. ఇదిలాఉంటే, స్వతంత్ర భారత దేశ చరిత్రలో తొలిసారిగా విపక్షాలు రాజ్యసభ ఛైర్మన్‌పై అవిశ్వాస తీర్మానానికి నోటీసు అందించాయి. ఎగువ సభ నిర్వహణలో ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ వివక్ష చూపుతున్నారని ఇండియా కూటమి పార్టీలు ఆరోపించాయి. సంఖ్యాబలం లేనందున అవిశ్వాస తీర్మానం సభామోదం పొందదని తమకు తెలుసునని, అయినప్పటికీ పార్లమెంటరీ ప్రజాస్వామ్య పరిరక్షణకు ఇది బలమైన సందేశం ఇస్తుందని విపక్షాలు అభిప్రాయపడ్డారు. మరోవైపు ధన్‌ఖడ్‌కు వ్యతిరేకంగా విపక్షాలు నోటీసివ్వడం అత్యంత విచారకరం, దురదృష్టకరమని పేర్కొన్న కేంద్ర ప్రభుత్వం.. దన్‌ఖడ్ సమర్థుడని కొనియాడింది

## బంగ్లా ప్రభుత్వం మాటలతో వినకపోతే మరో మార్గం వెతకండి: ఆరెస్సెస్



బంగ్లాదేశ్‌లో నెలకొన్న ఉద్రిక్తతలపై ఆర్‌స్సెస్ నేత సునీల్ అంబేకర్ కీలక వ్యాఖ్యలు చేశారు.

బంగ్లాదేశ్ లో హిందువులు, ఇతర మైనారిటీలపై దాడులు జరుగుతుండటంతో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో కేవలం సంప్రదింపులతోనే అక్కడి సమస్య పరిష్కారం కాదని ఆర్‌స్సెస్ నేత సునీల్ అంబేకర్ పేర్కొన్నారు. నాగ్‌పూర్‌లో నిర్వహించిన సకల హిందూ సమాజ్ సభలో ఆయన ఈమేరకు వ్యాఖ్యానించారు.

'కేంద్రం గట్టిగా ప్రయత్నించి కచ్చితమైన చర్యలు తీసుకోవాలి. చర్చలతో సమస్యను పరిష్కరించవచ్చని నేను ఆశిస్తున్నా. అలా కుదరకపోతే మరొక పరిష్కారాన్ని కనుగొనండి. నోబెల్ శాంతి బహుమతి అందుకున్న వ్యక్తి (మహ్మద్ యూనస్) నడుపుతున్న దేశంలో శాంతి లేదు' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బంగ్లాదేశ్‌లో నెలకొన్న పరిస్థితులను ఆయన ప్రస్తావించారు.

బంగ్లాదేశ్ జెండాను అగౌరవపరిచారనే ఆరోపణలపై చిన్మయ్ కృష్ణదాస్ ను ఢాకా పోలీసులు అరెస్టు చేయడం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. ఈ అరెస్టును వ్యతిరేకిస్తూ అక్కడి హిందువులు పెద్దఎత్తున నిరసనలు చేపట్టారు. ఈ నిరసనల్లో ఓ న్యాయవాది మరణించారు. ఈ క్రమంలో అక్కడి హిందువులు, ఇతర మైనారిటీలపై జరుగుతున్న దాడులపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఇదే విషయాన్ని భారత్ విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ అక్కడి ప్రభుత్వానికి తెలియజేశారు. ఇటీవల ఢాకా వెళ్లిన ఆయన ఆ దేశ విదేశాంగ శాఖ కార్యదర్శి మహమ్మద్ జషీమ్ ఉద్దీన్‌తో సమావేశమయ్యారు. తాత్కాలిక ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనస్‌తోనూ మిస్రీ భేటీ అయ్యారు.

మైనారిటీలపై 88 హింసాత్మక ఘటనలు: బంగ్లాదేశ్

ఈ భేటీ మరుసటి రోజే బంగ్లాదేశ్ దాడులకు సంబంధించిన నివేదికను బయటపెట్టింది. షేక్ హసీనా రాజీనామా అనంతరం ఆగస్టు 5నుంచి అక్టోబరు 22 మధ్యకాలంలో మైనారిటీలపై 88 మతపరమైన హింసాత్మక ఘటనలు జరిగిన్నట్లు బంగ్లాదేశ్ పేర్కొంది. ఈ ఘటనకు సంబంధించిన కేసుల్లో 70 మందిని అరెస్టు చేసినట్టు వెల్లడించింది.

## మీకు చేతకాక పోతే గద్దె దిగండి కానీ.. పేద పిల్లలను విషాహారంతో చంపకండి : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ : రాష్ట్రంలో మరోసారి ఫుడ్ పాయిజన్ కలకలం రేపింది. కలుషిత ఆహారం తిని విద్యార్థినులు అస్వస్థతకు గురైన ఘటన వికారాబాద్ జిల్లా తాండూరులో చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. పట్టణంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో మంగళవారం ఫుడ్ పాయిజన్‌తో 30 మంది విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎక్స్ వేదికగా స్పందించారు. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం అన్నారు.. అయినా విషాహారం సంఘటనలు మళ్లీ ఎందుకు జరుగుతున్నాయి సీఎం రేవంత్ రెడ్డి గారూ అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. మీ అసమర్థత బయటకు వస్తదనే కదా గురుకుల బాటలో మేము పాఠశాలలను తనిఖీ చేస్తే మా మీద కేసులు పెట్టి మీ మతిలేని మంత్రులను, ఎమ్మెల్యేలను మా పై ఉసిగొల్పింద్రు? మీకు చేతకాక పోతే గద్దె దిగండి కానీ, దయచేసి మా పేద పిల్లలను విషాహారంతో చంపకండి అని రేవంత్ రెడ్డి సర్కార్‌కు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు.

## మోహన్‌బాబు, విష్ణుకు హైకోర్టులో ఊరట

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: రాచకొండ పోలీసులు ఇచ్చిన నోటీసులపై హైకోర్టు స్టే ఇచ్చింది. మంచు మనోజ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన పహాడీషరీఫ్ పోలీసులు.. కేసు దర్యాప్తులో భాగంగా బుధవారం ఉదయం 10.30గంటలకు విచారణకు హాజరు కావాలని మోహన్‌బాబు, విష్ణుకు నోటీసులు జారీ చేశారు. ఏడాది పాటు ఎలాంటి గొడవల్లో తలదూర్చనని లక్ష రూపాయల పూచీకత్తు ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. పోలీసుల నోటీసులను సవాల్ చేస్తూ మోహన్‌బాబు, విష్ణు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌పై జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టింది.

మంచు మనోజ్ బౌన్సర్లను తీసుకొచ్చి ఇంట్లో గొడవ చేస్తున్నారని మోహన్‌బాబు తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. "కుటుంబ విషయాలను మీడియాలో పెద్దదిగా చేసి చూపిస్తున్నారు. మోహన్‌బాబు అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చేరారు. ఎలాంటి ఆధారాలు లేకుండా పోలీసులు నోటీసులిచ్చారు. రక్షణ కల్పించాలని ఈనెల 9న కమిషనర్‌కు విజ్ఞప్తి చేసినా పరిగణనలోకి తీసుకోలేదు. పోలీసులు ఇచ్చిన నోటీసులను రద్దు చేయాలి" కోర్టును కోరారు.

పరస్పర ఫిర్యాదులపై నమోదైన కేసులు కాకుండా.. జర్నలిస్టుపై దాడి చేసినందుకు మోహన్‌బాబుపై మరో క్రిమినల్ కేసు నమోదు చేశామని ప్రభుత్వ న్యాయవాది (జీపీ) కోర్టుకు తెలిపారు. నోటీసులు అందుకున్న మంచు మనోజ్ ఈరోజు విచారణకు హాజరయ్యాడని పేర్కొన్నారు. మోహన్‌బాబు ఇంటి వద్ద పోలీసు గస్తీ ఏర్పాటు చేయాలని ఆయన తరఫు న్యాయవాది నగేష్ కోరగా.. గస్తీ ఏర్పాటు చేయడం సాధ్యం కాదని జీపీ తెలిపారు. ప్రతి రెండు గంటలకోసారి గస్తీ పోలీసులు మోహన్‌బాబు ఇంటి వద్దకు వెళ్లి వస్తున్నారని చెప్పారు. తదుపరి విచారణ వరకు పరిస్థితిని పర్యవేక్షించాలని న్యాయస్థానం ఆదేశించింది. వాదనలు విన్న ధర్మాసనం.. రాచకొండ పోలీసులు జారీ చేసిన నోటీసులపై స్టే ఇచ్చింది. రాచకొండ పోలీసుల ముందు విచారణకు హాజరయ్యేందుకు ఈనెల 24 వరకు మినహాయింపు ఇచ్చింది.

మోహన్‌బాబు మంగళవారం రాత్రి గచ్చిబౌలిలోని కాంటినెంటల్ ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలియజేస్తూ తాజాగా ఆస్పత్రి బృందం ఒక హెల్త్ బులెటిన్‌ను విడుదల చేసింది. ఒళ్ళు నొప్పులు, ఆందోళన వంటి కారణాలతో ఆయన ఆస్పత్రిలో చేరారని పేర్కొంది. వైద్య పరీక్షల అనంతరం ఆయనకు కంటి దిగువభాగంలో గాయమైనట్లు గుర్తించింది. ప్రస్తుతం ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే.

## గీతా పారాయణానికి గిన్నిస్ రికార్డు



భోపాల్: మధ్యప్రదేశ్‌లోని భోపాల్, ఉజ్జయినిలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గీతా పారాయణానికి ప్రపంచ గిన్నిస్ రికార్డు లభించింది. దీనికి లాల్ పరేడ్ మైదానం వేదికైంది. ఈ భగవద్గీత పారాయణ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ హాజరయ్యారు. గీతా పారాయణానికి దాదాపు 5వేల మంది భక్తులు హాజరై గీతా పఠనం చేయడంతో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదైంది. డిసెంబర్ 11న(నేడు) గీతా జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

ఇందులో భాగంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ గీతా జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంపై హర్షం వ్యక్తం చేశారు. భారతదేశంలో మాత్రమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ప్రజలు గీతా బోధనలను పాటిస్తున్నారని తెలిపారు. వచ్చే మూడేళ్లలో రాష్ట్రంలో గీతాభవన్‌లు నిర్మిస్తామని పేర్కొన్నారు. ఇకపై రాష్ట్రంలోని గోశాలలను రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. వచ్చే ఏడాది జరిగే అంతర్జాతీయ గీతా మహోత్సవ్‌లో మధ్యప్రదేశ్‌ను భాగస్వామిగా చేయాలని ముఖ్యమంత్రి కోరారు.

## కాంగ్రెస్- టీఎంసీ.. భిన్నస్వరాలు!



పార్లమెంటు సమావేశాల్లో సభా కార్యకలాపాలు ఎలా సాగాలో భాజపా, కాంగ్రెస్‌లే నిర్ణయిస్తున్నాయని తృణమూల్ కాంగ్రెస్ విమర్శించింది.

దిల్లీ: విపక్ష 'ఇండియా కూటమి'లో విభేదాలు మరోసారి బయటపడ్డాయి. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైన నాటి నుంచి అదానీ అంశంపై చర్చకు డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. దీని వల్ల వాయిదాల పర్వం కొనసాగుతోంది. ఈ విషయంపై తాజాగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ పార్లమెంటు సమావేశాలు సజావుగా సాగాలని, ఇదే విపక్షాల లక్ష్యమని పేర్కొన్నారు. డిసెంబరు 13న కచ్చితంగా పార్లమెంట్‌లో రాజ్యాంగంపై చర్చ జరగాలని అన్నారు.

కాగా, సభా కార్యకలాపాలు ఎలా సాగాలో భాజపా, కాంగ్రెస్‌లే నిర్ణయిస్తున్నాయని తృణమూల్ కాంగ్రెస్ విమర్శించింది. టీఎంసీ ఎంపీ కల్యాణ్ బెనర్జీ మాట్లాడుతూ సభలోని ప్రతి విషయంలో భాజపా, కాంగ్రెస్ మాత్రమే నిర్ణయాలు తీసుకుంటున్నాయని.. ఈ వైఖరిపై ఇతర పార్టీ నేతలు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. సభలో తమకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని వాపోయారు. మరోవైపు, రాహుల్ నేడు పార్లమెంట్‌లో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిశారు. సభలో తనపై భాజపా నేతలు చేసిన అవమానకర వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించినట్లు కాంగ్రెస్ ఎంపీ మీడియాకు చెప్పారు.

లోక్‌సభలో అదానీ అంశంపై తక్షణమే చర్చ జరపాలని విపక్షాలు పట్టుబడుతున్నాయి. ఈ విషయంపై పార్లమెంట్ ప్రాంగణంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో విపక్ష నేతలు ఆందోళనలు కొనసాగిస్తున్నారు. అయితే, ఇందులో టీఎంసీ, సమాజ్‌వాదీ పార్టీ నేతలు పాల్గొనకపోవడం చర్చనీయాంశమైంది. ఈ రెండు పార్టీల ఎంపీలు సభా కార్యకలాపాల్లో పాల్గొన్నారు. ఇటీవల జరిగిన విపక్ష కూటమి భేటీకి కూడా టీఎంసీ దూరంగా ఉంది. పార్లమెంట్ సజావుగా సాగాలని తాము కోరుకుంటున్నామని తృణమూల్ నేతలు చెబుతున్నారు.

ప్రతిపక్ష కూటమికి సారథ్యం వహించే బాధ్యతను మమతా బెనర్జీకి అప్పగించాలని కాంగ్రెస్‌పై మిత్రపక్షాలు ఒత్తిడి తీసుకొస్తున్నాయి. ఇండియా కూటమిని తానే ఏర్పాటు చేశానన్న దీదీ.. దాన్ని సరిగ్గా నడపాల్సిన బాధ్యత సారథి స్థానంలో ఉన్నవారిపై ఉంటుందన్నారు. దీదీకి ఈ బాధ్యతలు అప్పగించడంపై కాంగ్రెస్ నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతుండగా.. సమాజ్‌వాదీ, శివసేన (ఉద్ధవ్) నేతలు ఆమెకు మద్దతు తెలుపుతున్నారు. దీంతో కూటమిలో గందరగోళ వాతావరణం నెలకొంది.

## రైల్వే సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం



దిల్లీ: రైల్వే సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. అయితే, ఈ బిల్లు రైల్వేల ప్రైవేటీకరణకు దారితీయదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. బిల్లుపై చర్చ సందర్భంగా రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. ఈ సవరణ ద్వారా రైల్వేలను ప్రైవేటీకరణ జరుగుతుందని ప్రతిపక్షాలు తప్పుడు కథనాలు తెరపైకి తెచ్చాయని అన్నారు. రైల్వే బిల్లుతో అలాంటిదేమీ జరగదన్నారు. రైల్వే బోర్డు పనితీరును మరింత మెరుగుపర్చడంతోపాటు స్వతంత్రతను పెంపొందించేలా రైల్వే సవరణ బిల్లు ఉందన్నారు.

## వరంగల్ నగరాభివృద్ధి పనులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయండి: మంత్రి పొంగులేటి

మొదటిపేజీ తరువాయి

నిర్దేశించిన గడువులోగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ప్రధానంగా వరంగల్ నగర అభివృద్ధి, ఐఆర్ఆర్, ఓఆర్ఆర్, భద్రకాళి చెరువు, విమానాశ్రయం తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రతి ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌లను త్వరితగతిన తయారు చేయాలని అధికారులకు సూచించారు. వరంగల్ నగర రింగ్ రోడ్డు జాతీయ రహదారులకు కనెక్టివిటీ ఉండేలా నిర్మాణం చేయాలన్నారు. ఇందుకు అవసరమైన భూసేకరణను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని స్పష్టం చేశారు. భద్రకాళి చెరువు శుద్ధీకరణ పనులను వేగవంతం చేయాలన్నారు.

## నాపై చూపిస్తున్న గౌరవానికి కృతజ్ఞతలు: మమతా బెనర్జీ

ఇంటర్నెట్ డెస్క్: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఇండియా కూటమికి మిత్రపక్షాల నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై గౌరవం, నమ్మకంతో కూటమికి సారథ్యం వహించే విషయంలో తనకు మద్దతిస్తున్నారని అన్నారు. వారందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. దేశం అభివృద్ధి చెందాలని..ప్రజలు బాగుండాలని తాను నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఇండియా కూటమిని తానే ఏర్పాటు చేశానని..కాబట్టి దాన్ని సరిగ్గా నడపాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు.

లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో వరుస పరాజయాల నేపథ్యంలో కాంగ్రెస్‌కు రాహుల్‌గాంధీ సారథ్యంపైనా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అవకాశం వస్తే ప్రతిపక్ష కూటమికి తాను సమర్థంగా సారథ్యం వహిస్తానని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఇటీవల చేసిన ప్రకటనతో విపక్షంలో భిన్నస్వరాలు పెరిగాయి. సమాజ్‌వాదీ, శివసేన (ఉద్ధవ్) నేతలు ఆమెకు మద్దతు తెలుపుతున్నారు. రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ) అధికార ప్రతినిధి మృత్యుంజయ్ తివారీ స్పందిస్తూ.."భాజపా వ్యతిరేక పోరాటంలో మమతా బెనర్జీ ఓ మూలస్తంభం. కూటమి నేతలందరం కూర్చొని నాయకత్వం గురించి మాట్లాడుకొంటాం" అన్నారు. కూటమిలో మమతా బెనర్జీ ప్రధాన భాగస్వామి కావాలని కోరుకొంటున్నట్లు ఉద్ధవ్ వర్గం శివసేన నేత సంజయ్ రౌత్ తెలిపారు. త్వరలోనే మిత్రపక్షాలతో కలిసి కోల్‌కతాకు వెళ్లి దీదీతో భేటీ కానున్నట్లు చెప్పారు.

# కోరుట్ల శిశు మందిర్ లో గీతా జయంతి

**ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి**

నిన్న తేదీ: 11 డిసెంబర్ 2024 బుధవారం రోజున కోరుట్ల లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో గీతా జయంతి ఘనంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల లోని ప్రముఖ లెక్చరర్,కవి,ఉపన్యాసకుడైన శ్రీ బట్టు హరికృష్ణ గారు, రిటైర్డ్ కమీషనర్ శ్రీ కుమార స్వామి గారు హాజరయ్యారు.ఈ.సందర్భంగా శ్రీ హరికృష్ణ గారు విద్యార్థులను,సభికులను ఉద్దేశించి మాట్లాడారు.గీతా జయంతి అనేది ఎవరో ఒకరి జయంతి లాంటి కాదన్నారు.భగవద్గీత సమగ్ర జీవన విధానం అన్నారు.గీత నాలుగు వేదాల,ఉపనిషత్తుల సారాంశం అన్నారు.ఏ వృత్తిలో ఉన్నా, ఏ పూజా విధానం






ఆచరించినా, ఏ స్థితిలో ఉన్నా గీత ఒక స్ఫూర్తి దాయక మార్గాన్ని చూపే మహత్తర పంచమ వేదం అని అన్నారు.గీత ను చదవడం, గీతా సారాంశాన్ని అ ఈర్థం చేసుకోవడం బాగా పెరిగింది అని అన్నారు.ధర్మానికి,అధర్మానికి ఉన్న తేడాను వివరిస్తూ భగవద్గీత మానవ జీవితంలోని అన్ని సందర్భాల్లో గీత ఒక కరదీపం అని, గీత ఒక మనోవికాస శాస్త్రమని శ్రీ హరికృష్ణ వివరించారు.శ్రీ కుమారస్వామి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ శిశుమందిర్ లో చదివే విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారాలు అందిస్తున్న అధ్యాపకులను అభినందించారు.ఈ మొత్తం కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ప్రభంద శ్రీ గోపు వెంకటేష్, కార్యదర్శి శ్రీ వనపర్తి చంద్ర మోహన్, కోశాధికారి శ్రీ నీలి శ్రీనివాస్ మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# సింగరేణి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి: జి.యం.లు



ఈనెల 23న నిర్వహించే సింగరేణి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వేంకటేశ్వర్లు అన్నారు. సంబంధిత గనుల, విభాగాల అధికారులతో బుధవారం జి.యం.కార్యాలయం నందు సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో అదేవిధంగా వివిధ గనులు, విభాగాల్లో నిర్వహించాల్సిన సింగరేణి దినోత్సవ వేడుకలకు సంబంధించి ఏర్పాట్లపై దృష్టి సాధించి వేడుకలు విజయవంతం అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఎస్వోటుజిఎం లు జి. రఘుపతి, బండి సత్య నారాయణ, ఏరియా ఇంజినీర్ వై.వి. శేఖరబాబు, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్%×% యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ అధికారులు సి.హెచ్.వెంకటరమణ, జె.రాజశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు కె.చంద్రశేఖర్, రాజేంద్ర కుమార్, కాశీ విశ్వేశ్వరరావు, కె.ఐలయ్య, పి.రాజారెడ్డి, ఆర్.రాజేశ్వరి, షబ్బీరుద్దీన్, గుర్రం శ్రీహరి, వివిధ గనుల విభాగాధిపతులు, సంక్షేమ అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కోరుట్లలో ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



**ఆకుల రంజిత్, కరపత్రం**

కోరుట్ల అయ్యప్ప దేవాలయం ఒక ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం.కోరుట్ల అల్లమయ్య గుట్ట పై వెలసిన అయ్యప్ప దేవాలయం దీక్షాపరులకు,భక్తులకు ఆవాసంగా మారింది.దేవాలయంలో అయ్యప్ప పూజలతో పాటు, గో సేవ అద్భుతంగా నిర్వహించబడుతున్నది.ఈ సంవత్సరం అయ్యప్ప దీక్షాపరుల సంఖ్య అధికంగా ఉన్నది. దాదాపు 600 లకు పైగా భక్తులు అమ్మ్యప్ప స్వామి దీక్షలు తీసుకున్నారని ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీ శ్రీనివాస్ గారు కరపత్రం తో అన్నారు.అన్నదానానికి,గో రక్షణకు, ఆలయ అభివృద్ధి పనులకు, ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రజలు,భక్తులు విరాళాలు సమర్పించి, ఆలయ భవ్య శోభకు తోడ్పడుతున్నారని అన్నారు.నిన్న అయ్యప్ప మహా పడి పూజ హంపి పీఠాధిపతి పూజ్య శ్రీ విద్యారణ్య భారతి గారి ఆధ్వర్యంలో జరిగింది.పూజా విశిష్టతను స్వామి వారు వివరించారు.ధర్మ రక్షణకు ప్రతి హిందువు నడుం కట్టాలని ఉద్బోధించారు.ఈ కార్యక్రమానికి కోరుట్ల నియోజక వర్గ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గారితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు ప్రజలు పాల్గొన్నారు.



# జేఎన్టీయూ కళాశాలలో మండల స్థాయి సీఎం కప్పు-2024 ఆటల పోటీలు



**కరపత్రం రామగిరి ప్రతినిధి, డిసెంబర్ 11.**

రామగిరి మండలం జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో మండల స్థాయి సీఎం కప్పు-2024 ఆటల పోటీలు ప్రారంభించడం జరిగింది.కబడ్డీ, ఖోఖో పురుషులు మరియు మహిళలు 18 సంవత్సరాల లోపు బాల బాలికలకు వాలీ బాల్ క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగిరి మండల ఎంపీడీవో శైలజ రాణి, ఎమ్మార్వో రామచంద్రారావు, జేఎన్టీయూ సూపరిడెంట్ గోపాల రెడ్డి, ఎంఈఓ కొమురమ్మ, రామగిరి ఎస్సై చంద్రకుమార్, ఏ.ఎస్.ఐ స్వామి, ఎంపీఓ ఉమేష్, మెడికల్ ఆఫీసర్ ప్రదీప్, పి ఈ టి లు కె సతీష్, వి. శ్రీనివాస్, సీనియర్ క్రీడాకారుడు కృష్ణారెడ్డి, అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఏఎన్ఎం లు మరియు మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన విద్యార్థులు ఈ కార్య క్రమంలో పాల్గొనడం జరిగింది.

# మోహన్ బాబుపై హత్యా యత్నం కేసు నమోదు చేయాలి

**- టీయూడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు శంకర్ దయాళ్ చారి డిమాండ్**
**- మెదక్ కలెక్టరేట్ ముందు నిరసన**

**కరపత్రం దినపత్రిక మెదక్ నర్సాపూర్.**

కవరేజ్ కు వెళ్లిన ETV, TV9, TV5 టీవీ ఛానళ్ల ప్రతినిధులపై దాడికి పాల్పడిన సీనియర్ సినీ నటుడు మంచు మోహన్ బాబుపై హత్యా యత్నం కేసు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలని టీయూడబ్ల్యూజే (ఐజెయూ) జిల్లా అధ్యక్షులు ఎ.శంకర్ దయాళ్ చారి డిమాండ్ డిమాండ్ చేశారు. బుధవారం మెదక్ కలెక్టరేట్ ముందు నిరసన తెలిపారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ నగేష్ కు వినతిపత్రం అందజేశారు. శంకర్ దయాళ్ చారి మాట్లాడుతూ... మోహన్ బాబు విలనిజం జర్నలిస్టులపై నడవదన్నారు. గతంలో సినిమా నటి సాక్షి శివానంద్, సీనియర్ నటి జయంతిలపై మోహన్ బాబు చేసిన దాడులు, పెట్టిన హింసలు ఇప్పటికి అనేక మందికి గుర్తు వున్నాయన్నారు.



ఒక సినిమా నటుడుగా, నిర్మాతగా, డైరెక్టర్ గా, పార్ట్ టైం రాజకీయ వేత్తగా, విద్యా సంస్థల నిర్వాహకుడిగా, రియల్ ఎస్టేట్ ఓనర్ గా..... ఎన్ని పాత్రలు వేసినా తన క్రిమినల్ బుద్ధిని మోహన్ బాబు ఏనాడు వదిలి పెట్ట లేదని ధ్వజమెత్తారు. నిజాలను భరించే శక్తిలేక టీ.వీ.9 ప్రతినిధిపై నటుడు మోహన్ బాబు వీరావేశంగా దాడి చేయడం అర్థం అవుతుందన్నారు. మోహన్ బాబుపై హత్యా యత్నం కేసు నమోదు చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన తప్పదని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. సంతోష్ కుమార్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు నాగరాజు, ఐజెయూ మాజీ సభ్యులు ఫరూక్ హుస్సేన్, నాయకులు మురళీధర్ గుప్తా, శ్రీధర్, శ్రీనివాస్, గోవర్ధన్ రెడ్డి, అల్లాడి శేఖర్, శ్రీనివాస్, ఆంజనేయులు, కృష్ణమూర్తి, హమీద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మోహన్ బాబు పై కేసు నమోదు చేయాలి

**- ఆమ్ ఆద్మీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూర్ణచందర్ గౌడ్**

**కరపత్రం -కరీంనగర్:**



మీడియా ప్రతినిధుల పై దాడి చేసిన సినీ నటుడు మోహన్ బాబు పై కేసు నమోదు చేయాలని ఆ మాది పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ దోనికేనా పూర్ణచందర్ గౌడ్ డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మీడియా ప్రతినిధులపై మోహన్ బాబు దాడి చేయడం హేయమన్నారు. పోలీసులు వెంటనే స్పందించి మోహన్ బాబు పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలన్నారు. మీడియాకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఈ సంఘటనపై సినీ పరిశ్రమ, మా అసోసియేషన్ స్పందించాలని లేనియెడల ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# పకడ్బందీగా ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన

- ఐదు వందల మందికి ఒక సర్వేయర్
- 31వ తేదీ నాటికి పరిశీలన పూర్తి చేయాలి
- సామాజిక సర్వేకు తుదిగడువు 13వ తేదీ
- 14వ తేదీన సంక్షేమ హాస్టల్ విద్యార్థులతో సహపంక్తి భోజనం
- 15,16 తేదీల్లో జరిగే గ్రూప్ -2 పరీక్షలకు విస్తృత ఏర్పాట్లు
- కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ ,హౌసింగ్. సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**కరపత్రం దినపత్రిక మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి. డిసెంబర్ 11**

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన దరఖాస్తుల పరిశీలనను పకడ్బందీగా చేపట్టాలని రెవెన్యూ ,హౌసింగ్. సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన , గ్రూప్ -2 పరీక్షల నిర్వహణ, మెస్ ఛార్జీలపెంపు, సామాజిక సర్వే తదితర అంశాలపై బుధవారం సచివాలయం నుంచి ముఖ్యమంత్రి సలహా దారులు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ " ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజా పాలనలో వచ్చిన 80 లక్షల దరఖాస్తుల పరిశీలనను ఈనెల 31వతేదీ లోగా పూర్తిచేయాలి. పరిశీలన చేసిన సర్వే వివరాలను మొబైల్ యాప్‌లో నమోదు చేయాలి, ప్రతి ఐదు




వందల మందికి ఒక ఉద్యోగి ( సర్వేయర్) ను నియమించుకోవాలి. సర్వే లో ఇందిరమ్మ కమిటీ సభ్యులను కూడా భాగస్వామ్యం చేయాలి, రాష్ట్రంలో ఎక్కడైనా ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు కాక పోతే వెంటనే ఏర్పాటు చేసుకోవాలి, ఏ గ్రామంలో సర్వే నిర్వహిస్తారో ఆ ముందు రోజు రాత్రి గ్రామంలో చాటింపు చేయాలి. అంతేగాక స్థానిక పరిస్థితులను బట్టి కలెక్టర్‌లు ప్రణాళికలు రూపొందించుకోవాలి, ఏ ఒక్క దరఖాస్తును విడిచిపెట్టకుండా చిన్న చిన్న పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా పకడ్బందీగా సర్వే నిర్వహించాలి, సర్వే వివరాలపై ప్రతి రోజు కలెక్టర్ లు సమీక్షించాలి, ప్రతి జిల్లా కేంద్రంలో ఫిర్యాదులు, సలహాలకోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసుకోవాలి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఓ నిరంతర ప్రక్రియ ఈ ఏడాది 4.5 లక్షల ఇండ్లను నిర్మించబోతున్నాం "కలెక్టర్ లకు మంత్రి సూచించారు.గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ప్రభుత్వ వసతి గృహాలలో చదువుకొనే విద్యార్థుల మెస్ ఛార్జీలను ఒక్కసారి కూడాపెంచలేదు. మా ప్రభుత్వం ఏడాది లోపే 40 శాతం మెస్ ఛార్జీలు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం వల్ల 7.65 లక్షల మంది విద్యార్దులకు ప్రయోజనం కలిగింది. కలెక్టర్లు తరచూ హాస్టళ్లను తనిఖీ చేసి విద్యార్థులకు అందించే సరుకుల క్వాలిటీ, క్వాంటిటీపై ప్రధానంగా దృష్టి సారించాలి. ఈనెల 14వ తేదీన మంత్రులు , ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ,పార్లమెంటు సభ్యులు స్థానికంగా ఉన్న సంక్షేమ హాస్టళ్లను సందర్శించి అక్కడే విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తాం. ఈకార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాల్గొనాలి.

సామాజిక సర్వే రాష్ట్రంలో 1కోటీ 16 లక్షల కుటుంబాలకు గాను 1కోటీ 12 లక్షల కుటుంబాల సామాజిక సర్వే (99.09 శాతం) పూర్తిచేయడం జరిగింది. ఇందుకు కృషి చేసిన అధికారులకు ముఖ్యమంత్రి గారి తరపున, రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈనెల 13వ తేదీ సామాజిక సర్వేకు తుదిగడువు. ఆ తర్వాత ప్రజా పాలన సేవా కేంద్రాలలో కూడా కుటుంబ సర్వే వివరాలను నమోదు చేసుకోవచ్చు.ఈనెల 15, 16 తేదీలలో జరిగే గ్రూప్-2 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ గౌతమ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రూప్ 2 పరీక్ష కేంద్రాలుగా 116 సెంటర్లను ఎంపిక చేయడం జరిగిందని జిల్లాలో 72 వేల993 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాధిక గుప్త విజయేందర్ రెడ్డి డిఆర్ఓ హరిప్రియ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# మీడియా ప్రతినిధులపై సినీ నటుడు మోహన్ బాబు దాడి...

**- ఖండించిన టీడబ్ల్యూజేఎఫ్**

**కరపత్రం-కరీంనగర్:**

మీడియా ప్రతినిధులపై సినీ నటుడు మోహన్ బాబు దాడి చేయడాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) తీవ్రంగా ఖండించింది. ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉన్న మీడియాకు జవాబుదారిగా ఉండాల్సిన వ్యక్తులు అసహనంతో బౌతికదాడులకుపాల్పడడం సరైంది కాదని ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొమ్మెర తిరుపతి, కుడితాడు బాపురావు లు పేర్కొన్నారు. సమాజానికి వాస్తవాలు చెప్పడం కోసం పాత్రికేయులు వృత్తి నిబద్ధతతో పనిచేస్తారని, అలాంటి మీడియా ప్రతినిధులపై దాడీ చేసిన మోహన్ బాబు మీడియా కు బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. మీడియా ప్రతినిధులపై దాడి చేసిన మోహన్ బాబుపై కేసు నమోదు చేయాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు.

# ముగిసిన కంపెనీ స్థాయి అథ్లెటిక్స్ , స్విమ్మింగ్, త్రో బాల్ పోటీలు

క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, కోల్ ఇండియా స్థాయిలో సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు.




రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహించిన కంపెనీ స్థాయి అథ్లెటిక్స్ , స్విమ్మింగ్, త్రో బాల్ పోటీలలో భాగంగా బుధవారం రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటల పోటీలలో గెలుపు ఓటములు తాత్కాలికమని , కావున క్రీడాకారులు పట్టు వదలకుండా సాధన చేస్తే విజయం తప్పకుండా వరిస్తుందని అన్నారు. క్రీడాకారులు క్రమం తప్పకుండా సాధన చేస్తూ కోల్ ఇండియా స్థాయి పోటీల్లో రాణించి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ పోటీలను నిర్వహించడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, విజయవంతం చేయడంలో కృషి చేసిన నిర్వాహకులందరికీ అభినందనలు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు వారి అభిప్రాయాలను తెలియజేస్తూ పోటీల సందర్భంగా చాలా చక్కని వసతులు, ఏర్పాట్లు చేశారని అన్నారు. ఎలాంటి విభేదాలకు తావివ్వకుండా నిర్వాహకులు ఈ పోటీలను నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ పోటీల్లో బెల్లంపల్లి-మందమర్రి, శ్రీరాంపూర్, రామగుండం -1&2, రామగుండం 3 -భూపాలపల్లి, మణుగూరు-ఇల్లందు, కార్పొరేట్-కొత్తగూడెం రీజియన్ల నుండి సుమారు 300 మంది క్రీడాకారులు 49 విభాగాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రారెడ్డి, ఎన్. శ్రీనివాసరావు, అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్. వెంకటరమణ, ఎస్వోటుజియం జి.రఘుపతి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు షబ్బిరుద్దీన్, గుర్రం శ్రీహరి, గౌరవ కార్యదర్శి వి.సునీల్ ప్రసాద్ , అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్ వెస్లి, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నరసింహ రెడ్డి, ఇతర అధికారులు, స్పోర్ట్స్ సూపర్వైజర్లు, కార్మిక సంఘాల నాయకులు, సీనియర్ క్రీడాకారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# గీతా పారకునికి బిజెపి ఆధ్వర్యంలో ఘన సన్మానం సన్మానం..



**కరపత్రం శంకర పట్నం డిసెంబర్ 11**
గీతా జయంతిని పురస్కరించుకొని బుధవారం శంకరపట్నం మండలం, కేశవపట్నం గ్రామానికి చెందిన గీతా ప్రచారకుడు, భూపతి శంకర్ లింగం ను బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడారు భూపతి శంకర్ లింగం గీతా పటనదారి 18 పర్వాలు అనునిత్యం పటియిస్తూ గ్రామంలో ఆధ్యాత్మికత పెంపొందించుటకు కృషి చేస్తున్న భూపతి శంకర్ లింగం గీతా పట్టణం లో అనునిత్యం దైవ స్మరణ చేస్తాడని, గీతా జయంతిని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా శాల్వాలతో సన్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మహిళా మోర్చా అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, ఎస్టి మోర్చ మండల అధ్యక్షుడు బిజిలి సారయ్య, శక్తి కేంద్రం రాసమల్ల శ్రీనివాస్, బొజ్జ సాయిప్రకాష్, గుర్రం శ్రీనివాస్, భక్తులు నాగభూషణం భూపతి, పార్థసారథి, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మొలంగూర్ లో ప్రభుత్వ భూమిలో పేదలకు ఇళ్ల స్థలాలు పంచాలి...

- ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలి....
- రిలే నిరాహార దీక్ష చేపట్టిన గణేష్....
- దీక్ష విరంపజేసన సీనియర్ న్యాయవాది ముక్కెర రాజు...
- దళిత, ప్రజా సంఘాల మద్దతు....





**కరపత్రం శంకరపట్నం డిసెంబర్ 11**
మొలంగూర్ గ్రామంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వం భూమిని స్వాధీనం చేసుకొని, ఇండ్లు లేని పేదలందరికీ పంచాలని డిమాండ్ చేస్తూ ఒక్కరోజు రిలే నిరాహార దీక్ష చేపట్టిన ఆ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు మోరె గణేష్ కు దళిత సంఘాల మద్దతు పుష్కలంగా బుధవారం లభించింది. రిలే నిరాహార దీక్ష శిబిరానికి చేరుకున్న, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు అంతడుపుల సతీష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కనుకుంట్ల శ్రీనివాస్, దళిత సంఘాల తాజా మాజీ సర్పంచులు కొండ్ర రాజయ్య, దాసారపు భద్రయ్య, సీనియర్ న్యాయవాది మోరె శ్రీనివాస్, దళిత ,ప్రజా, కుల, సంఘాల నాయకులు గణేష్ కు సంఘీభావం తెలిపి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా హాజరైన నాయకులు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం శంకర పట్నం మండలం ,మొలంగూర్ గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు మోరె గణేష్ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ లక్ష్మీ పథకంలో మొలంగూర్ గ్రామంలోని703,378 సర్వే నంబర్లు ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని గణేష్ పోరాటం చేస్తున్నాడని, అట్టి భూమిని సర్వే చేయించి ఇందిరమ్మ గృహ నిర్మాణం కోసం గ్రామంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ పేదల కోసం స్థలాన్ని కేటాయించాలని చట్టసభలకు ప్రాతినిధ్య వహించే నేతలతో పాటు, ఉన్నతాధికారులకు గణేష్ పేదల పక్షాన వినతి పత్రాన్ని అందించాడని, అధికార యంత్రాంగం నేటికీ స్పందించకపోవడంతో గణేష్ ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిలో గుడిసెల నిర్మాణం కోసం గుడిసెల బాట పేరుమీద ఒక్కరోజు రిలే నిరాహార దీక్ష మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా పాలకులు ఉన్నతాధికారులు స్పందించి మొలంగూర్ గ్రామంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని, ప్రభుత్వము స్వాధీనం చేసుకొని, ఎస్సీ, ఎస్టీ, బీసీ ,పేద బడుగు బలహీన వర్గాల ఇల్లు లేని జాగలేని పేదలందరికీ పంచాలని గణేష్ పేదల పక్షాన పోరాటం కొనసాగించడం అభినందనీయమని, గణేష్ విన్నపాలను, రిలే నిరాహార దీక్షతోనైనా ఇప్పటికైన పాలకులు, ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. లేకుంటే గణేష్ కు అండగా ఉండి ఆందోళనలను ఉద్ధృతం చేస్తామని దళిత సంఘాల నాయకులు హెచ్చరించారు. మొలంగూర్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షకు పూర్తి సంఘీభావం తెలిపినట్లు హాజరైన నాయకులు తెలిపారు. గణేష్ చేపట్టిన ఒక్కరోజు గుడిసెల పోరాటం రిలే నిరాహార దీక్షను తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీనియర్ న్యాయవాది ముక్కెర రాజు సంఘీభావం తెలిపి గణేష్ కు నిమ్మరసం ఇచ్చి దీక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత సంఘ నాయకులు బొజ్జ రవి, ప్రజాసంఘాల నాయకులు మోరె సతీష్, బొజ్జ బిక్షపతి, దళిత, ప్రజా సంఘాల, వివిధ కుల సంఘాల నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కనపర్తి కళాకారుల గ్రామ వేదిక కమిటీ నియామకం..



**కరపత్రం ప్రతినిధి, వీణవంక, డిసెంబర్ 11.**

వీణవంక మండలం కనపర్తి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక ఆధ్వర్యంలో గ్రామశాఖను బుధవారం రోజున ఎన్నుకున్నారు.గ్రామ శాఖ అధ్యక్షుడిగా చుక్కల రవీందర్,ఉపాధ్యక్షుడిగా బొల్లు సదానందం,కర్నె తిరుపతి,ప్రధాన కార్యదర్శిగా పర్లపల్లితిరుపతి,కోశాధికారిగా ముంజ రవీందర్ ను ఎన్నుకున్నట్లు జమ్మికుంట మండల కళాకారుల వేదిక అధ్యక్షుడు వేముల అశోక్,ఉపాధ్యక్షుడు రంగు లింగయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారికి కళాకారులు సమాజంలో ఎదుర్కొన్నటువంటి ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి వారి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు.గ్రామ శాఖ కమిటీకి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు బోల్ల కొమురయ్య,ప్రధాన కార్యదర్శి బొడ్డు రాములు,కోశాధికారి తాళ్లపల్లి సంపత్,సీనియర్ కళాకారులు హుస్సేన్ నాయి,పడాల సత్యనారాయణకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారులు దేశం గర్వించే స్థాయిలో రాణించాలి..

- వీణవంక విద్యాధికారిణి శోభారాణి..



**కరపత్రం ప్రతినిధి,వీణవంక, డిసెంబర్ 11.**
వీణవంక మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల మైదానంలో సీఎం కప్ ఆటల పోటీలను ఎంపీడీవో శ్రీధర్, ఎంఈఓ శోభారాణి, హెచ్ఎం అశోక్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ నెల 10 ,11, 12 తేదీలలో క్రీడా పోటీలను మూడు రోజులపాటు ఆటలు కొనసాగుతున్నాయని, కబడ్డీ ,కోకో అథ్లెటిక్స్, వాలీబాల్ ,యోగ విభాగంలో క్రీడా పోటీలు జరగనున్నట్లు వెల్లడించారు. వీణవంక మండలంలోని వివిధ గ్రామాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు క్రీడా పోటీలలో పాల్గొనడం జరుగుతుందని మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందని మండల స్థాయి అధికారులు పేర్కొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేసి, జిల్లా స్థాయిలో క్రీడా పోటీలలో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన..

- జమ్మికుంట ఎక్సైజ్ ఎస్ ఐ సౌమ్య..

**కరపత్రం ప్రతినిధి,వీణవంక, డిసెంబర్ 11.**




వీణవంక మండలం ఘన్ముక్ల మోడల్ స్కూల్ లో యాంటీ డ్రగ్స్ పై విద్యార్థులకు,ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్ ఐ సౌమ్య మాట్లాడుతూ...ప్రస్తుతం ప్రపంచాన్ని, సమాజాన్ని పట్టిపీడిస్తున్న అంశం మత్తు పదార్ధాల వినియోగం అని అన్నారు . విద్యార్థులు మత్తుపదార్ధాలకి బానిసలుకావొద్దని..మత్తుపదార్ధాలకు బానిసలుగా మారవద్దని, యువత బంగారు భవిష్యత్తును కాపాడుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ మోయిజ్ బేగ్,ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, ఎక్సైజ్ సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతం చేయండి...

## మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 11 ...**




జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని12, 23, 24, 25,26, 27 పలు వార్డులలో స్వయంగా కమిషనర్ మొహమ్మద్ ఆయాజ్ పర్యటించారు. సర్వే చేస్తున్న తీరును ఆయన పరిశీలించారు. వార్డు ఆఫీసర్లు విధిగా ప్రతి దరఖాస్తు దారుని ఇంటికి వెళ్లి సర్వే పనులు అన్ లైన్ లో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి తో పాటు పలువురు వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని ఆదుకున్న మాజీ జడ్పిటిసి

**కరపత్రం రామగిరి ప్రతినిధి, డిసెంబర్ 11.**
రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో నివాసం ఉంటున్న చంద్రశేఖర నరేందర్ అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలిసిన వెంటనే మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి, దహన సంస్కారాల నిమిత్తం ఆర్థిక సాయం చేయడం జరిగింది. అనంతరం స్థానికులు మృతుడికి ఇద్దరు చిన్న పిల్లల ఉన్నారు వారి గురించి ఆలోచించాలని కోరగా వెంటనే స్పందించి తప్పకుండా న్యాయం చేస్తానని తెలపడం జరిగింది.

